విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   శనివారం 21 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00

## విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తికి నష్టపరిహారం అందజేసిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,20,(మన వార్త)** రెండేళ్ల క్రితం విద్యుత్ షాక్ గురైన సెంట్రింగ్ కూలీ త్రిపాల్ నాయక్ జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్పలోని రెండవ అంతస్తులు పనిచేస్తుండగా పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ తగలడంతో శరీరం పాక్షికంగా కాలడంతో గాయాల పాలయ్యాడు.ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి బాధితుడిని ఆదుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇటీవల బాధితుడికి విద్యుత్ శాఖ నుంచి రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం మంజూరు కాగా పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడు త్రిపాల్ నాయక్ కు విద్యుత్ శాఖ అధికారులు శాంక్షన్ చేసిన చెక్కును అందజేశారు.

## రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ




**మన వార్త** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు.రేషన్కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహతో కలిసి గురువారం హైదరాబాద్లోని సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. కొత్త రేషన్ కార్డుల కోసం అక్టోబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. అర్హులందరికీ కార్డులందాలనీ, అదే సందర్భంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్రావు, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డిఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు కేసులో సుప్రీం కీలక నిర్ణయం




**మన వార్త** సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది.సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ




**మహబూబ్ నగర్ , సెప్టెంబర్ .20. (మన వార్త ప్రతినిధి )**అంగన్వాడి కేంద్రాలను సరిగా పర్యవేక్షణ చేయనందుకుగాను సంబంధిత సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వీరేందిర బోయి జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.శుక్రవారం ఆమె గండీడ్ మండలం, వెన్నాచేడ్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .అంగన్వాడి కేంద్రంలో కేవలం 6 మంది పిల్లలే ఉండడం, వారికి సైతం తగినంతగా పౌష్టికాహారం లేకపోవడం గమనించిన జిల్లా కలెక్టర్ కేంద్రాన్ని సొంత భవనంలో ఎందుకు నిర్వహిస్తున్నారని అంగన్వాడి టీచర్ ను ప్రశ్నించారు. కాగా ప్రభుత్వం నుండి అంగన్వాడి కేంద్రాల రెంటు సకాలంలో రానందున సొంత భవనంలో నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ జిల్లా కలెక్టర్ కి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సూపర్వైజర్లు సరిగా పర్యవేక్షించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సూపర్వైజర్లపై చర్య తీసుకోవాలని, షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆవె ఆదేశించారు.గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను తరచు తనిఖీ చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం పి ఓ ను,గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెన్నచెడు, సల్కర్ పేట ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉప కేంద్రాలకు వచ్చే అవుట్ పేషెంట్ల వివరాలు ,ఫ్రైడే డ్రై డే నిర్వహణ, సీజనల్ వ్యాధుల తో పరీక్షలకై వచ్చే వారి వివరాలను ,మందులు, రిజిస్టర్ల నిర్వహణ తదితరాంశాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు .ఎంపీవో నరేందర్ రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

# కస్టమర్ తిట్టడంతో

## ఆత్మహత్య చేసుకున్న డెలివరీ బాయ్





**మన వార్త** ఫుడ్ డెలివరీ ఆలస్యంగా చేశాడని ఓ మహిళా కస్టమర్ తిట్టడంతో ఆత్మహత్య చేసుకున్నాడు డెలివరీ బాయ్. బి.కామ్ చదువుతున్న పవిత్రన్ సెప్టెంబరు 11న కొరట్టూరు ప్రాంతంలో ఫుడ్ డెలివరీకి కస్టమర్ ఇంటిని గుర్తించేందుకు సమయం పట్టడంతో ఆలస్యం డెలివరీ చేసాడు.అయితే ఫుడ్ ను ఆలస్యంగా డెలివరీ చేయడంపై పవిత్రన్ ను తిట్టిన కస్టమర్ అటు తర్వాత ఫుడ్ డెలివరీ సంస్థకు పవిత్రన్ పై ఫిర్యాదు చేసింది. అయితే రెండు రోజుల తర్వాత కస్టమర్ ఇంటిపై రాయితో దాడి చేసిన పవిత్రన్ పై పోలీసులకు ఫిర్యాదు చేసింది కస్టమర్.అయితే వరుస ఘటనతో డిప్రెషన్ లోకి వెళ్ళి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు పవిత్రన్. సూసైడ్ నోట్ లో నా మరణానికి కారణం డెలివరీ సమయంలో వ్యక్తి తిట్టడంతో నేను డిప్రెషన్‌లోకి వెళ్లాను. అలాంటి మహిళలు ఉన్నంత వరకు మరిన్ని మరణాలు సంభవిస్తాయి అంటూ రాసాడు పవిత్రన్. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సినిమా తరహాలో స్మగ్లింగ్

### భారీగా పట్టుబడిన గంజాయి




**మన వార్త** గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఒక గంజాయి స్మగ్లర్లను హాసన్ పర్తి, తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్ట్ చేశారు.వీరి నుంచి పోలీసులు సుమారు రూ.85 లక్షల విలువ గల 338 కిలోల గంజాయి తో పాటు గంజాయిని తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడించారు. పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు హాసన్ పర్తి ఎస్ఐ దేవేందర్ రెడ్డి, హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అనంతరం సాగర్ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానస్పదంగా వస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు తనిఖీ చేయగా ట్రాలీ అడుగు భాగంలో రహస్యంగా ఏర్పాటు చేసిన డబ్బా లో గంజాయి ప్యాకెట్లను పోలీసులు గుర్తించారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడికి గంజాయి తీసుకు రమ్మని చెప్పిన వ్యక్తితో పాటు గంజాయిని అందజేసిన వ్యక్తులు ఇరువురు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఏసీపీ సైదులు, కాజీపేట ఏసీపీ తిరుమల్ , తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఇన్స్ స్పెక్టర్ సురేష్ , హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్ఐ దేవేందర్ , రవితో పాటు ఇతర పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, నంది రాం నాయక్ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త



సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2023 - 24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.ఇందులో సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు.ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది.

## స్వచ్ఛత హి సేవ శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించిన వార్డు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం నందు వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి స్వచ్ఛత హి సేవ మూడవరోజు కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గృహకల్పనందు ఉన్న పార్కు లో ఉన్న చెత్తాచెదారాన్ని మరియు పిచ్చిముక్కలను వార్డు ప్రజల సహకారంతో చేయించడం జరిగినది ఈ సందర్భంగా వార్డులో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరు కూడా వారానికి ఒక రెండు గంటలు మన వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి సి ఓ సరిత వార్డు జవాన్ లక్ష్మణ్ ఆర్పి అనిత మరియు మెప్మా సిబ్బంది వార్డు ప్రజలు పవన్ శైలజ సత్యవతి సరిత లక్ష్మి లక్ష్మన్న గౌసియా అనిత బేగం టెంట్ శ్రీను రాజు బాలు హరి మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న పీఎస్ఆర్ ట్రస్ట్ వరద సాయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ సాయానికి తోడు తమ వంతు సాయం కూడా అందించాలని సదుద్దేశ్యంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి చెందిన పీఎస్ఆర్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వరద సాయం శుక్రవారమూ కొనసాగింది. ఖమ్మం రూరల్ మండలం శ్రీరాం నగర్, ఎదులాపురం గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థికసాయంతో పాటు నిత్యవసరాలను సుమారు 45 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, చారి, రాజు, భుజంగరావు, రమేష్, శేషు రెడ్డి, సీపీఐ నాయకులు వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నెల వేతనాన్ని వితరణగా అందించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెం ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి తన నెల జీతం అందించారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకి అయన అందించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ వరదల వల్ల రాష్ట్రంలో భారీ నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై వత్తిడి తేవాలని కోరారు.

## బ్యాంక్ కాలనీ పార్క్ స్థలాన్ని పరిశీలించిన మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ లోని వెంకటాపురం బ్యాంక్ కాలనీ పార్క్ స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కబ్జా చేసిన పార్క్ స్థలాన్ని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మరియు సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ వాసులు చక్రిధర్. లక్ష్మీ నారాయణ. చిన్నపురెడ్డి. అనిల్. జనార్ధన్. బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్. విజయ్ శేఖర్. రాజు. రామ్. రమేష్. గిరిధర్. రాజు నాయక్ తదితరులు

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన వారికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను 50 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో. కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి. సబిత అనిల్ కిషోర్. బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్. ఢిల్లీ పరమేష్. జావిద్. తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..



**–రాష్ట్ర బీసీ నాయకుడు పులి రజనీకాంత్...**

**హన్మకొండ సెప్టెంబర్ 20(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని బీసీ రాష్ట్ర నాయకుడు పులి రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హనుమకొండలోని బి.సి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సర్వేను నిక్కచ్చిగా చేయాలని అన్నారు. బీసీలను ఆయా వర్గాల ప్రజల ఆర్థిక,సామాజిక, రాజకీయ స్థితిగతులు కూడా వెలుగులోకి తీసుకువచ్చి అవకాశం ఇవ్వాలని అన్నారు. మనదేశంలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు ఎప్పుడు అన్యాయం జరుగుతుందని, అలా అన్యాయం జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన విధంగా బీసీలకు న్యాయం చేయాలని, అదేవిధంగా త్వరలో ఏర్పాటు చేయబోయేటువంటి కార్పొరేషన్లలో కూడా బీసీ నాయకులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కులగణన సర్వేతో విద్య,ఉద్యోగ రంగాలతో పాటు వారు సామాజికంగా, ఆర్థికంగా కూడా బలపడే అవకాశం ఉందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం బీసీలు 51 శాతం ఉంటే ఇప్పుడు 60 శాతానికి పైగా ఉన్నారని,అసెంబ్లీ ఎన్నికల్లోను,శాసనమండలి ఎన్నికల్లోను బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. బిజెపి,బి ఆర్ ఎస్. 2018లో పార్లమెంట్ సాక్షిగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ భారతదేశంలో రాబోయే జనగణలో కుల గణనకు తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దాన్ని పరిగణలోకి తీసుకొని కేంద్ర నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బీసీలంతా ఐక్యతగా పనిచేసి, బి. సి లంత ఉద్యమంలా కదిలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బుద్ధ వెంకన్న,గుండెకారి రంగారావు,రుద్రారపు రాజు,మహేష్ గౌడ్,రఘు,మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్ యజమాన్యం




**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి,సెప్టెంబర్21, (మనవార్త)** యూనియన్ బ్యాంక్ యాజమాన్యం బాధ్యతారాహిత్య, ఉద్యోగ వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ ఈనెల 27వ తేదీన సికింద్రాబాద్ లో ఒక రోజు సమ్మెను నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ (ఎఐయుబిఓఎఫ్), ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐయుబిఇఎ) నాయకులు ప్రకటించారు. తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని గురువారం ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి ఎఐయుబిఇఎ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రవీంద్రనాధ్ ప్రసంగిస్తూ యూనియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ ఆర్) తో సహా మొత్తం బ్యాంక్ యాజమాన్యం బ్యాంక్ మెరుగైన పని విధానాన్ని, పరస్పర సహకార వాతావరణాన్ని ప్రోత్సహించడానికి బదులుగా, ఉద్యోగులను బెదిరించడం, నిబంధనలను ఉల్లంఘించే చర్యలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు చేస్తున్న న్యాయబద్దమైన ఉద్యమాలను కూడా యాజమాన్యం పట్టించుకోకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నదని, ఫలితంగా బ్యాంక్ మనుగడకు ప్రమాదం ఏర్పడే పరిస్థితిని కొనసాగిస్తున్నారని విమర్శించారు. యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.రాజ్ మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారుల యూనియన్లతో చర్చలు జరిపి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, బ్యాంక్ కార్యకలాపాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర చర్మకరుల సంఘం రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (మన వార్తా ప్రతినిధి )** హైదారాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన చార్మకరుల జె ఏ సి రాష్ట్ర సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చర్మకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అని,వారి అభివృద్ధి కోసం నిధులను ఏర్పాటు చేయాలని,రాష్ట్ర వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కాశింజె ఏ సి అధ్యక్షులు రాజేందర్,కన్వీనర్ కుసపటి శ్రీను,మాజీ జి యం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి



**హన్మకొండ సెప్టెంబర్ 20(మానవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** పెండింగ్ లో ఉన్న ఫీజు రీంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్, బుట్టి శ్యామ్ మాట్లాడుతూ బీసీ కుల గణన చేపట్టాలి, స్థానికి సంస్థ ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ బీసీ కుల గణన చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి పవన్, జిల్లా అధికార ప్రతినిధి బగ్గి రాజకుమార్, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు నాయిని సరస్వతి, జిల్లా కార్యదర్శి ఆకుల విజయ,ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షురాలు ఇమ్మడి ప్రసన్న,బీసీ నాయకులు బాబు, యాదవ్ సంఘం నాయకులు భిక్షమైయా యాదవ్, కె యూ అధ్యక్షులు ఆగపాటి రాజకుమార్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో సాబీర్ పాషా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మదీనా మస్జిద్ 14నెం అహలె సున్నత్ వల్ జమాత్ ఆధ్వర్యం లో విశ్వకారుణ్యమూర్తి మహమ్మద్ ప్రవక్త వారి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన జులూస్ ఏ మొహమ్మది శాంతి ర్యాలీ నీ ప్రారంభించిన సీపీఐ జిల్లా కార్యదర్శి రథ సారథి సాబీర్ పాషా జిల్లా మైనారిటీ నాయకులు నయీం ఖురేషి జిల్లా ఏ ఎస్ జె అధ్యక్షులు కరీం సహాబ్ సీపీఐ నాయకులు సింగిరాల రమేష్ , జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫహీం గారు, ఖయుమ్ మస్జిద్ అధ్యక్షులు ఉస్మాన్ ప్రధాన కార్యదర్శి అంకుష్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ లో చిరువ్యాపారులతో శ్రమదానం...




**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఆవరణంలో చిరువ్యాపారులతో శ్రమదానం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెల్త్ అసిస్టెంట్ మహేష్ హాజరయ్యారు. కూరగాయల మార్కెట్ లోని చెత్తను చిరువ్యపారులచేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూరగాయలు కొనుగోలు, అమ్మకాలు చేసే వారు ప్రతిరోజు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, కుళ్లిపోయిన కూరగాయలను ఎప్పటికప్పుడు మున్సిపల్ వాహనానికి అందించినట్లయితే కుళ్ళిన కూరగాయలతో ఎరువు తయారు చేస్తామని దానికి మీరు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్లు అందించకుండా, జ్యూట్ బ్యాగ్ ఉపయోగించే విధంగా వినియోగదారులకు తెలియజేయాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ జవాన్లు రవి, సంపత్ లతో పాటు పలువురు పరిశుద్య కార్మికులు,అగ్రికల్చర్ మార్కెట్ సిబ్బంది, కూరగాయల చిరు వ్యాపారాలు పలువురు పాల్గొన్నారు.

## వార్త కథనాలను ఫిర్యాదుల కు స్పందించని తీరు ఎందుకు..



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లో భారీ అక్రమ షెడ్ నిర్మాణాలు పలువురికి కాసులు కురిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. వివరాల్లో కి వెళ్తే వెంకటాపురం లక్ష్మీ కళామందిర్ ఎదురుగా ఉన్న స్థలం లో భారీ అక్రమ షెడ్ నిర్మాణాలు చేస్తున్నారు. వివాదంలో కోర్టులో ఉన్నప్పటికీ. కేసు పెండింగ్ లో ఉన్నా కూడా అక్రమ నిర్మాణాలు చేస్తున్న ,అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. షెడ్ పై గతంలో కూడా వివిధ పత్రికలలో వార్తలు వచ్చినా కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుపోవడం అనుమానాలకు తావిస్తుంది. ఈ అక్రమ షెడ్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అభివృద్ధి పనులకు పాలక మండలి ఆమోదం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర రావు ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని 30 వార్డులలో సిసి రోడ్లు,మురికి కాలువల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు మరియు బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లతో పాటు ఇతర పనులకోసం 31 అంశాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు మునిసిపల్ కమిషనర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్,చైర్మన్ రాజేశ్వరరావు వైస్ చైర్మన్ దేశిని స్వప్నా కోటి,మేనేజర్ రాజీరెడ్డి, ఏ ఇ నరేష్, టీ పి ఓ శ్రీధర్,కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిన్న కుర్చీలు వితరణ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 20 ( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి మోత్కులగూడెంకు చెందిన బిజెపి నాయకులు కుర్చీలను అందించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ 82 శాతం పోలింగ్ శాతం వచ్చిన వారికి పోలింగ్ బూత్ అధ్యక్షులకు నగదు పారితోషకం ఇస్తానని చెప్పారు. పోలింగ్ శాతం రావడంతో చెప్పిన మాట ప్రకారం నగదు పారితోషికాన్ని భూత్ అధ్యక్షులకు అందించగా పోలింగ్ అధ్యక్షులు ఆకుల కిషన్,రావుల మైపాల్, పొనగంటి రవికుమార్ ( పీ జే ఆర్) శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు కుర్చీలు పాఠశాలకు అందించారు. వారిని పాఠశాల కమిటీ బృందం ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, శ్రీలం శ్రీనివాస్,బచ్చు శివకుమార్ , ఆకుల పోచయ్య, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, గుండా ప్రవీణ్ మరియు ప్రధాన ఆచార్యులు గుడికందుల సుదర్శన్ ఘనంగా సన్మానించారు.

## అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి జిల్లా కార్యదర్శి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం ఎలాంటి ఆదాయ పరిమితి లేకుండా అర్హులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి అలాగే హెల్త్ కార్డులు మంజూరు చేయాలి ప్రభుత్వం ఒక్క ప్రజా ప్రతినిధుల ద్వారానే సలహాలు సూచనలు తీసుకోవడం అని కొత్తకార్డుల మంజూరులో ప్రజల భాగస్వామ్యం కూడా తీసుకుంటే సమస్యలు తెలిసే అవకాశం ఉందని తెలంగాణ ప్రజలు ఆర్థికంగా ఎన్నో కుటుంబాలు వెనకబడ్డారని రాష్ట్రంలో ని నిరుద్యోగంతో యువతకొట్టుమిట్టాడుతున్నారని తెలంగాణలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారు అలాగే ఏదైనా జబ్బు చేస్తే కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని నిస్సహాయులు కాబట్టి అందరికీ హెల్త్ కార్డులు మరియు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బాలికల వసతి గృహాలను సందర్శించిన కలెక్టర్..



**హుజురాబాద్, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
పలు బాలికల వసతి గృహలను కలెక్టర్ సందర్శించారు. హుజురాబాద్ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, కేసి క్యాంప్ లోని బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఉంటున్న గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఇస్తున్న ఆహారం మెను, వసతుల గురించి వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్య మైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్య, ఎంపీడీవో టి. సునీత, ఎంఈఓ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఉన్నారు.

## రెండవ విడత దళితబంధు నిధులు మంజూరు చేపించండి..



**– ప్రణవ్ ను కోరిన దళిత బంధు కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు.**
**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేపించవలసిందిగా కృషి చేయాలని దళితబంధు కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో దళిత బంధు పేరుతో మాకు ఆశ చూపెట్టి అకౌంట్లో డబ్బులు వేసినట్టే వేసి వాటిని ఉపయోగించకుండా చేశారని,రెండు సంవత్సరాలు ఎమ్మెల్సీగా కౌశిక్ రెడ్డి తమకు దళిత బంధు రెండో విడత ఇప్పించలేదని,రెండోవిడత రాక తాము ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు రెండోవిడత దళితబంధు వచ్చేలాగా సంబంధిత మంత్రులతో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా కృషి చేయాలని ప్రణవ్ ను కోరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తున్నానని,రెండో విడత దళితబంధు వచ్చేలాగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్,అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్,సుంకరి రమేష్,పుల్లూరు సదానందం,రాజ్ కుమార్,భద్రయ్య,రామస్వామి,సతీష్,అంకూస్,ఓంకార్,భిక్షపతి,శంకర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ లెట్ లేకున్నా బహుళ అంతస్తుల నిర్మాణాలకు పర్మిషన్ లు ఎలా ఇస్తారు...



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలోని ఏడు కాలనీ లలో డ్రైన్ అవుట్ లెట్ సమస్య పరిష్కరించాలని. అన్ని కాలనీ సభ్యులను తీసుకొని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి. ఎం డి. అశోక్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. మచ్చ బొల్లారం 133 డివిజన్ లో డ్రైన్ అవుట్ లెట్ లేని కారణంగా మధ్యతరగతి వాళ్లు నివసించే కాలనీలలో అవుట్ లెట్ లేకున్నా బహుళ అంతస్తుల నిర్మాణాలకు మాత్రం ఫిజిబిలిటీ పర్మిషన్ ఇవ్వడం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. వీలైనంత త్వరగా పనులను వేగవంతం చేయాలని మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశాంతి రెడ్డి. సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి. జీకే. హనుమంతరావు. మధుసూదన్ రెడ్డి. డోలి రమేష్. మేకల రాము యాదవ్. ప్రశాంత్ రెడ్డి. కాలనీవాసులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని కౌకూర్ రాజీవ్ గృహకల్ప లో పార్క్ అభివృద్ధి స్లైడ్స్. మెర్రీ గో రౌండ్స్, స్వింగ్స్ వంటి పిల్లలకు ఆట పరికరాలు, యువత కోసం ఓపెన్ జిమ్ పరికరాలు, పార్క్ చుట్టూ వాకింగ్ ట్రాక్ వంటి ఆటల సామగ్రి కోసం 89 లక్షల వ్యయంతో సీనియర్ సిటిజన్ల కోసం మల్టీపర్పస్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్ట్, బాక్స్ క్రికెట్ కోర్ట్, సీటింగ్ కోసం బెంచ్‌లను. ఆర్ జి కె వద్ద వాటర్ బోర్డ్ జంక్షన్ పనులను పురోగతి లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ ను పనులను సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అక్కడ ఉన్న కాలనీ వాసులకు నేరుగా ఆయా బ్లాక్ లకు త్రాగునీరు సరఫరా నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని. మహాలక్ష్మి పేదరిక గ్యాస్ సర్టిఫికెట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు. డిసి శ్రీనివాస్ రెడ్డి. ఇంజనీరింగ్ సిబ్బంది. పారిశుద్ధ్య సిబ్బంది. కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్. రాజ్ జితేందర్ నాథ్. మల్లికార్జున్. అల్వాల్ సర్కిల్ క్యాడర్ మరియు ఆర్జికే కాలనీలకు చెందిన రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ కు ఘన సన్మానం



**గజ్వేల్ సెప్టెంబర్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పద్మశాలి సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో గాడిపల్లి భాస్కర్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారామ్, పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు నేత మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ కు గజమాల, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందని ప్రజా నాయకుడు, రాజకీయంలో రాణించి ప్రజాసేవలో తన వంతు పాత్ర పోషిస్తూ అందరి మన్నన పొందుతూ ముందుకు సాగుతున్న గాడిపల్లి భాస్కర్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం యువజన విభాగం కోశాధికారి గుండు మల్లేశం, ఉపాధ్యక్షులు సబ్బని చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు వెంకటేష్, నాగరాజు, శ్రీనివాస్, హనుమాన్ దాస్, విష్ణువర్ధన్, కృష్ణ, ప్రసాద్, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో భాస్కర్ కు సన్మానం



**గజ్వేల్ సెప్టెంబర్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం అభయ హస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో భాస్కర్ కు శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, అభయహస్తం మిత్రబృందం అధ్యక్షుడు రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ రాజకీయంలో రాణించి ప్రజాసేవలో తన వంతు పాత్ర పోషిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గాడి పల్లి భాస్కర్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, రుక్మయ్య, దొంతుల సత్యనారాయణ, కొమురవెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**–ఏ ఈ సుర్వేశ్వర చారి.**
**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
రెండవ శనివారం సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం జమ్మికుంట పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ సుర్వేశ్వర చారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాచనపల్లి సబ్ స్టేషన్ లో చేపట్టనున్న మరమత్తులు నిమిత్తం మోత్కులగూడెం మారుతి నగర్ హౌసింగ్ బోర్డ్ దుర్గా కాలనీ, అంబేద్కర్ కాలనీ, పాత మార్కెట్, మాజిద్ ఏరియా, మాచనపల్లి గ్రామంలో 12 గంటల 30 నిముషాల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,20,(మన వార్త)**
ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్ లో వినాయక చవితి ఉత్సవాల సందర్బంగా కాలనీ వాసులు ఆహ్వానం మేరకు గణేశుని మండపాలలోని ముఖ్యఅతిథులుగా ప్రత్యేక పూజలో ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరీన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య ముదిరాజ్, బంటు నరేష్ మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూకలమర్రిలో ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు..

**వేములవాడ, సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంధర్భంగా మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల దాతగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సంఘ స్వామి యాదవ్ వ్యవహరించారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసం తో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, గారు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో విద్యార్థులు ఉత్తమప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు జాతీయ కబడ్డీ క్రీడాకారులు బొడ్డు రాములు,వకలబరణం శ్రీనివాస్, మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ రమేష్, కో కన్వీనర్ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు హమీద్, రవీందర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, అక్కనపల్లి దేవయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన ఎస్సై




**శంకరపట్నం,సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
జాతీయ కరాటే పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి అభినందించారు. ఈనెల 15న ఆదివారం కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో దమ్ముక కామ్ షటోరియో కరాటే వారి ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి సిల్వర్ పథకం సాధించిన శంకరపట్నం మండలం కాచాపూర్ పరిధిలో నివాసముంటున్న ఊకంటి రవి కూతురు సన్నిహిత నాలుగు సంవత్సరాల నుండి హుజురాబాద్ లోని కరాటే మాస్టర్ జలీల్ వద్ద శిక్షణ తీసుకుంది. ఈ సందర్భంగా పథకం సాధించిన విద్యార్థిని సన్నిహిత మెడలో సిల్వర్ పతాకాన్ని వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కరాటే మాస్టర్ జలీల్ విద్యార్థిని తండ్రి ఊకంటి రవి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు,యువతీ యువకులు,ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో స్కూల్లు కాలేజీలకు పంపుతున్నప్పటికీ కొంతమంది పిల్లలు జల్సాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన స్పోర్ట్స్ కరాటే లాంటివి నేర్చుకుని జిల్లా, రాష్ట్ర జాతీయ,పోటీలలో పాల్గొని తమ తల్లిదండ్రులకే కాకుండా వారి గ్రామానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ ఉన్నారు.

## కుత్బుల్లాపూర్ లోఈద్ మిలాద్ ఉన్నబీ పండుగ వేడుకలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,20,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో " ఈద్ మిలాద్ ఉన్నబీ" పండుగ సందర్భంగా అంబేద్కర్ నగర్ మస్జిద్ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మస్జీద్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుగు రాధా కృష్ణ, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజీజ్, సయ్యద్ అన్వర్, షేక్ ఖయూం పాషా, జేసీ పాల్, మసీద్ సద్దార్ మహ్మద్ సలీమ్ సబ్, మగ్ధూమ్ సబ్, సమద్, ఘనీ పాషా, ఇర్ఫాన్, మహబూబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి గర్భిణులు పిల్లలు పోషకాహారాన్ని తీసుకోవాలి



**శంకరపట్నం,సెప్టెంబర్ 20( మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సంపూర్ణ ఆరోగ్యానికి గర్భిణులు,బాలింతలు,పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని తహసిల్దార్ బత్తుల భాస్కర్ అన్నారు. శుక్రవారం సభ కార్యక్రమంలో భాగంగా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్ 1లో నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా తహసిల్దార్ భాస్కర్ హాజరై మాట్లాడారు. సంపూర్ణ ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే, పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే పాలు గుడ్లు, బాలమృతంలో అధిక పోషకాలు కలిగి ఉన్నాయని, అంగన్వాడి కేంద్రాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ధర్మారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు ఎంపీఓ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గర్భిణులు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కవిత, స్రవంతి, పంచాయతీ కార్యదర్శులు, ఎలగందుల శ్రీనివాస్,ప్రతాప్ ఏఎన్ఎం నర్సమ్మ, వనజ, విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పద్మ,స్వరూప,శోభ ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్ వాడి లో భోధన..





**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**
**హుజురాబాద్, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్ వాడి లో చక్కటి భోధన ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో ఐ సి డి సి అధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ఆట, పాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్ వాడి కేంద్రాల ద్వారా చిన్నారుల మనో వికాసం అభివృద్ధి చెందుతుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్ వాడి కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్ వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య



పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని రక్షణ సంరక్షణ సంక్షేమంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు కలెక్టర్ పమేలా సత్పతి సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, సిడిపిఓ సుగుణ, తహశీల్దార్ కే. కనకయ్య, ఎంపీడీవో టి. సునీత, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్ నగర్ లో వినాయక చవితి ఉత్సవాలో కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,20,(మన వార్త)**
ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ చింతల్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్ లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కాలనీ వాసులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలో ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,128 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి, ఎస్ .మనోహర్, రాంరెడ్డి మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి



**- ఈ నెల 23 నుంచి 28 వరకు సంరక్షణ కేంద్రాల తనిఖీ**
**- అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**హన్మకొండ సెప్టెంబర్ 20(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) కనీస ప్రమణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ వెంకట రెడ్డి అన్నారు, శుక్రవారం రోజున కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి అధ్యక్షత జరిగింది, ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు. ఈ నెల 23 నుండి 28 వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె లలితా దేవి మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక,శిశు గృహ మేనేజర్ డి నగేష్, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్ చైతన్య, కౌన్సిలర్ మాధవి, ఓఆర్డబ్ల్యు పి విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లిలో వైద్య శిబిరం...




**హసన్ పర్తి సెప్టెంబర్ 20(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** హనుమకొండ జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ ఓ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మెడికల్ అధికారి వెంకటేష్ తెలిపారు. ఇందులో భాగంగా హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలో ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మడిపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 19 మందికి డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎవరికి వ్యాధి నిర్ధారణ కాలేదని మెడికల్ అధికారి వేంకటేష్ తెలిపారు. గ్రామంలో 156 మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, పిహెచ్ఎన్ మెరీనా, సూపర్వైజర్లు లచ్చులు, పద్మమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ఈశ్వరి, సమత, సంతోష్, మోసిన్, ఆశాలు సరిత,సుకన్య, నిర్మల, శోభ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా ప్రకటించిన ప్రభుత్వం



**-ఇది ఏఐటియూ సి పోరాటాల ఫలితమేనని కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎర్రగాని కృష్ణయ్య ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (మన వార్తా ప్రతినిధి )** సింగరేణి యాజమాన్యం మరియు తెలంగాణ ప్రభుత్వం 2023 -24 ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీకి వచ్చిన లాభాల నుండి పర్మినెంట్ కార్మికులకు 33% లాభాల వాటాను శుక్రవారం నాడు ప్రకటించింది. అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా,ఐక్య ఉద్యమాల ఫలితంగా మరియు ప్రస్తుతం కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సారథ్యంలో గుర్తింపు సంఘం- ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య కే రాజకుమార్ కృషితో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఒక్కొక్కరికి సుమారు 25 వేల మందికి రూ : 5000/-రూపాయల చొప్పున ప్రభుత్వం నేడు ప్రకటించింది. దీనిని ఏఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్వాగతిస్తుందని, హర్షం వ్యక్తం చేస్తున్నట్లుగా కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య తెలిపారు. భవిష్యత్తులో కూడా కాంట్రాక్ట్ కార్మికులందరూ ఐక్యంగా ఉండి వేతనాలు పెంచుకోవడంతో పాటు అనేక హక్కులనుసాధించుకోవడానికి సిద్ధంగా ఉండాలనిపిలుపునిచ్చారు. గుర్తింపు సంఘం సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఫలితాలను సాధించడానికి ఏఐటియుసి సిద్ధంగా ఉందని తెలిపారు.

## కుల బహిష్కరణ చేసిన వారిపై యస్.సి.,యస్.టి. కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన

# మాదిగ జే.ఏ.సి. స్టేట్ జనరల్ సెక్రటరీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి)** కామారెడ్డి జిల్లాలోని,తాడ్వాయికి చెందిన మాదిగ కులానికి చెందిన యువతిని,బి.సి.(కుర్మా)కులానికి చెందిన యువకుడు కులాంతర వివాహం చేసుకున్నారు. ఈ ఘటనకు అక్కడ బి.సి.కులానికి చెందినవారు,కులాంతర వివాహం చేసుకున్న వారిని,కుల బహిష్కరణ చేసిన,ఈ ఆటవిక,మూర?పు ఆలోచన పై స్పందించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ ఈ విషయాన్ని కోర్టులు సుమోటు కేసుగా స్వీకరించి,కుల బహిష్కరణ చేసిన వారిపై యస్.సి.,యస్.టి.అట్రాసిటి కేసు పెట్టి,నవ దంపతులకు స్వేచ్ఛను కలిగించాలని,వారు కుటుంబంతో కలిసి ఉండే విధంగా కృషి చేయాలని కోరుతూ,కుల వివక్షతో,అహంకారంతో కుల బహిష్కరణ చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

## నోరూరించే రుచులను అందిస్తూ రుచికరమైన భోజనానికి చిరునామాగా శైనీస్ కిచెన్ నిలవాలి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,20,(మన వార్త)**
ఈరోజు కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన "శైనీస్ కిచెన్స్" ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ అద్వితీయ రుచులకు చిరునామాగా "శైనీస్ కిచెన్" నిలవాలన్నారు. రుచికరమైన భోజనాన్ని అందిస్తూ చుట్టుపక్కల వినియోగదారుల మన్ననలను పొంది దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్,మాధవరం కృష్ణారావు,అనిల్ జాదవ్,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్,మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్,జిహెచ్ఎంసి కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు,మహిళా నాయకురాలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.